పాకిస్తాన్ నుండి కొత్త ప్రమాదం

అక్కడి ఘటనలనుండి మన దేశం నేర్చుకోవలసిన గుణపాఠాలు

ఒకదానివెంట మరొకటి త్వరతత్వరగా జరిగిన పరిణామాలు పాకిస్తాన్‌ను అల్లల్లాడించాయ్. పరిస్థితి ఇప్పటికి ఎంతవరకు అధ్వాన్నమయింది? ముమ్మాటికు ఇంకా ఎంతటి అధ్వాన్నస్థితి రాబోతున్నది? పత్రికలలోను, ప్రపంచంలోని ముఖ్యదేశాల విదేశాంగ కార్యాలయాలలోను - అన్నిటికన్నా ఎక్కువగా భారతదేశంలో - ఈ సమస్య ఆత్రుతతో, ఆవేశంతో చర్చించబడుతోంది.

ఆదివారం పార్లమెంటు ప్రజాతంత్రరాజ్యాల రూపంలో భారత, పాకిస్తాన్‌లో రెండూ కలిసే ఉద్భవించాయి. పాకిస్తాన్‌లో ప్రజాతంత్ర చిహ్నం ఏమీ మిగలలేదు; ఎన్నాళ్లబడిన మంత్రివర్గాలు బర్తరఫ్ అయ్యాయి. కాబినెట్‌లు, మ్యూనిసిపాలిటీలు, జిల్లా బోర్డులు - ప్రజాసంస్థలన్నీ రద్దుచేయబడ్డాయి, రాజ్యాంగం సహితం రద్దుచేయబడింది. తన కళ్లలోని ప్రజాతంత్రాన్ని రద్దుచేయడానికి వైద్యాన్ని ఉపయోగించిన అధ్యక్షుడు మీర్జాగానే వైద్యాధిపతి జనరల్ ఆయూబ్‌ఖాన్ ఇంగ్లండు పర్యటన ప్రవాసం పంపాడు; జనరల్ ఆయూబ్ కేవలం పాకిస్తాన్‌కు ఏకైక నియంత అయ్యాడు. పాకిస్తాన్‌ను ఇంకావరకు పరిపాలించిన రాజకీయ జాయకుల స్వార్థాన్ని, అవినీతిని ఖండించుతున్నట్లు, పెద్దపెద్దకబుర్లు చెబుతూ, ప్రజాతంత్ర వ్యవస్థను రద్దుచేయడాన్ని సమర్థించుకొన్నాడు మీర్జా. ఆయూబ్‌ఖాన్ తాను చెప్పే కబుర్లన్నిటినీ చిత్తశుద్ధితో నిజంగా వారు నమ్మినట్లయితే, తా మధ్యేచ్ఛించిన ఉన్నత పదవులను స్వీకరించి ప్రజలకు చేసిన ప్రమాణాలను పాటించి నట్లయితే, తమ దేశ రాజ్యాంగ చట్టాన్ని గౌరవించినట్లయితే, తానున్న ఎన్నాళ్లకూ కారు చేసియుండవలసింది అవినీతి పరులకు, స్వార్థపరులకు వ్యతిరేకంగా న్యాయమైన తీర్పును ఇవ్వడానికి, నిస్పక్షపాతంగా పాకిస్తాన్‌లో ఉన్న "మలినాన్ని శుభ్రపరచేందుకూ" పాకిస్తాన్ ప్రజలకు అవకాశం ఇచ్చి ఉండవలసింది.

కేవలం ఒక్క విచారకర పరిస్థితికి, పాకిస్తాన్ పడిపోవడానికి కారణమైన అభివృద్ధి నిరోధక విధానాలను అవలంబించటంలో ఇతర రాజకీయ జాయకులకు ఎంత బాధ్యత ఉందో, మీర్జా, ఆయూబ్‌లకు కూడా అంతే ఉంది

ఎన్నికలంటే చచ్చేటంత భయం

ఏటేటా, అధ్యక్షుడు మీర్జా పథకంలోకి పాకిస్తాన్ రాజకీయ పార్టీల జాయకులు ఎన్నికలు జరగకుండా తప్పించి, ఒకరిపై ఒకరు రాజ్యాంగ రీత్యా తిరుగుబాట్లు కొనసాగించుకుంటూ వచ్చారు పాకిస్తాన్‌లో ఇంతవరకూ జనరల్ ఎన్నికలే జరగలేదు. కూలిపోయిన పాకిస్తాన్‌లో ప్రజలు వారికి శిక్ష చెప్పారు. ఒక నొక్కవుకు వ్యక్తిగతమైన ముస్లిమ్ లీగ్‌ను తుడిచిపెట్టి వేశారు. అందుచే పశ్చిమ పాకిస్తాన్‌లో ఎన్నికలు జరిపేధైర్యం వారికి లేకపోయింది.

ప్రజలలో అసంతృప్తి హెచ్చిన కొలదీ, పాకిస్తాన్ అంతటా జనరల్ ఎన్నికల్ని జరపాలనేకోర్కె ప్రబలిన కొలదీ, పార్టీ తగాదాలు, అంతఃపుర కుట్రలు, కొత్త కొత్త పార్టీల ఆవిర్భావం, పునరవతరణలు జరిగాయి చిట్టచివరకు, పరిపాలన రాజకీయ పార్టీలు, తాము బ్రతికి బట్టకట్టడానికి, జనరల్ ఎన్నికల్ని అవసరమని ఎన్నికలు జరుపుతామని ప్రకటించవలసివచ్చింది. ఎన్నికలు జరిగినట్లయితే పాకిస్తాన్ జాతీయ అనుకూల, భూస్వామ్య, అభివృద్ధి నిరోధక శక్తులు బాగా బలహీనపడతాయనేది ప్రతివారికీ తెలిసినదే

ఈ శీతాకాలంలో జరగవలసిన జనరల్ ఎన్నికల్లో పాకిస్తాన్ ప్రజానీకం ఇచ్చే తీర్పుకుండి తప్పించుకోడానికై, ఈ దశలో, పాకిస్తాన్ యథార్థమైన సామ్రాజ్యవాదులు తమ పనికి పాకిస్తాన్ పాత రాజకీయ జాయకులు పనికిరారని భావించారు అందుచే ప్రజాతంత్రం రాజ్యాంగ చట్టాలతోనూ, వారికిగూడా స్వస్తి చెప్పేందుకు 9 న జరిగిన చర్చలో వివిధ పార్టీల ప్రతినిధులు రాజాపు ఏకగ్రీవం ఈ విషయాన్ని అంగీకరించారు.

"పదేళ్లకాలం నిధులు ఇంకా పడిపోయాయి. విశేషాధికారం అనాయాసంగా విధ్వంసకరంగా పడిపోయి అందోళన కలుగజేస్తున్నాయి. దిగుమతులు వినాశకరంగా పెరిగాయి. గతసంవత్సరం ధాన్యాల ఉత్పత్తి 100 కి 5 పాళ్ళు పడిపోయింది."

ఆర్థిక మంత్రి అంజద్ అలీ పై విషయాన్ని బయటపెట్టాడు. ముడి పదార్థాల కొరత వలన పారిశ్రామిక ఉత్పత్తి పడిపోయింది. కరాచీలోని పరిశ్రమల ఉత్పత్తిశక్తిలో 100 కి 85 మాత్రమే ఉపయోగించుకొనబడుతూంది. 1949 ఏప్రిల్‌లో పర్యటించిన 100 అనుకొంటే, ఈ సంవత్సరం జూన్‌లో 63 మాత్రమేవుంది. ఒక ప్రక్కన డబ్బు పట్టుకు పెరుగుతున్నా, డబ్బుకు తగిన సరుకులు లభ్యంగాక ఆ రెండింటికీ మధ్యనున్న వేగం అలాగేవుంటూ, సరుకులు లభ్యం కావడం రోజురోజుకూ కష్టమయింది.

మాజీప్రధానీ, ఆర్థిక మంత్రి అయిన మహమ్మదలీ, పాకిస్తాన్ ఆర్థిక విధానం "పైకి ఎదగడంగాక ప్రక్కకు ఒరుగుతూ ముందుకు పోతున్నది" అనిఅన్నాడు

గత అయిదేండ్లలో పాకిస్తాన్ 80 కోట్ల డాలర్లు సహాయంపొందినదనీ, అమ్‌జద్ అలీ బయటపెట్టాడు కాని ఇందులో ఉత్పత్తి పరిశ్రమలకు 18 కోట్ల 60 లక్షల డాలర్లు మాత్రమే వినియోగింపబడ్డాయనీ, మిగతా మొత్తం ఆహారపదార్థాలు, కొన్ని పరిశ్రమలకు కావలసిన మాడి పదార్థాలు, పాంకేతిక సహాయం మొదలైనవాటికి వినియోగించబడింది (ఫ్రెస్‌లుక్ ఇండియా, అక్టోబర్ 10)

ఆర్థికమంత్రి విశేష సహాయాన్ని సమీక్షించేందుకు ఒక కమిటీనికూడా నియమించాడు ఆ కమిటీ నివేదికను "డాన్" పత్రిక ఆగస్టు 19 న ప్రకటించింది ఆ నివేదిక భయంకరమైన పదజాలంతో కూడుకుని ఉన్నా, అందులోని అంశాలు చాలా విషయాలను బయటపెడుతున్నాయి.

అమెరికా సహాయ స్వభావ

పదార్థాలకొరకూ, రవాణాలకు పెట్టినమనతులవల్ల అమెరికాసహాయం యొక్క ఉపయోగం చాలావరకు తగ్గిపోయిందని పై నివేదిక బయటపెట్టింది 100కి 50 వంతుకు అమెరికా ఓడలలోనే సరుకులు తెచ్చుకోవాలి. అలాగే, అమెరికా ధరలు చాలా ఎక్కువగా ఉన్నా అమెరికా మార్కెట్లలోనే కొనుగోలు జరపాలి.

అమెరికా సహాయం పొందుతున్న ప్రాజెక్టులలో అమెరికా ప్రవీణులను చాలా ఉంచి పెట్టారు. పాకిస్తాన్‌లో ఉంటున్న ప్రతి అమెరికా ప్రవీణునికీ సంవత్సరానికి 25 వేల అమెరికన్ డాలర్లు, 24 వేలరూపాయలూ ఖర్చవుతున్నవి అంటే దాదాపు నెలకు 12 వేల రూపాయలు ఖర్చవుతోందన్నమాట ఇంత ఎక్కువ జీతాలు ముట్టచెబుతున్నా ఈ ప్రవీణులు కొన్నిసందర్భాలలో వారికప్పచెప్పిన పనులకు తగినవారు కాదని ఈ నివేదిక తెలియజేసింది

ప్రాజెక్టుల కిచ్చిన సహాయాన్ని చాలా మందకొడిగా వుపయోగించుకొంటున్నారు. అవసరమైన కార్యాలకు సహకారాల తతంగాలతోను, కాలయాపనతోను, ఆ సొమ్ము కొన్ని సంవత్సరాలలో 100కి 40 పాళ్లు మాత్రమే 1957 జూన్ నాటికి పూర్తయి, ఇతర సమస్యలు అందాయి. పెట్టుబడిపెట్టిన సంస్థలకు అనుగుణంగా ఫలితాలు కలగలేదు. విశేష సహాయంగూర్చి సమీక్షించిన కమిటీ నివేదిక పై విధంగా చెప్పడమేగాక, ఇంకా ఇలా అంది:

"అవసరమైన వ్యవధిని మించి విశేష సహాయం పొందడం కొనసాగించరాదు."

పైన చెప్పిన విషయాలన్నీ పరిపాలక వర్గమే అంగీకరించి వర్ణించుతూన్నదంటే, అమెరికా సహాయం అంటే అర్థమేమిటో, తమ జీవితం అధ్వాన్నంకావడానికీ, నిరుద్యోగానికీ ఆకలి, దారిద్ర్యాలకు అది ఎంత కారణమో పాకిస్తాన్ సామాన్య ప్రజలు ఏమనుకొంటున్నారో స్పష్టమౌతుంది.

సామ్రాజ్యవాదుల కీలుబొమ్మల పరిపాలన విధానమూ, ఆర్థిక విధానమూ పాకిస్తాన్ ప్రజల సమ్మతి పొందక పోవడమేగాక, పాకిస్తాన్‌ను పాశ్చాత్యరాజ్యాల వేదికగా ఉపయోగించుకోవలసిన అవసరంవల్ల అక్కడ పైనుంచి నియంతృత్వం వారికి అవసరమయింది. ఆసియా - ఆఫ్రికా ప్రపంచం అంతటిలోనూ వచ్చిన మార్పులను చూచి ఈ నియంతృత్వ స్థాపనకు వారు కొందరపడ్డారు.

అరబ్బు దేశాలలో బ్రిటన్, అమెరికాలకు ప్రధాన విధాలు ఒకదాని తర్వాత ఒకటి నిరాశా తీశాయి బాగ్దాద్ కూటమిని విచ్ఛిన్నమైంది పాకిస్తాన్ ఒక్కటే మిగిలిపోయిన పెద్దదేశం. ఈ కూటమిని యింకా అలాగే నిల్పివుంచడానికి దీనిని బలంగా తీసుకున్నాయి

సామ్యవాదులు పశ్చిమఆసియా నుండి తూర్పుఆసియాకు తమ దురాక్రమణను తరలించారు కాని అక్కడ జనశక్తులు గట్టిగా తిరుగుబెబ్బతీసింది చైనా ప్రధాన భూభాగంలోకి తిరిగి ప్రవేశించడానికి జంగ్ - కై షేక్ సాధనం కారాదని డల్లెస్ కూడా కామన్ అంగీకరించవలసి వచ్చింది.

ఆసియా - ఆఫ్రికా ప్రపంచంలో ఒక్క పాకిస్తానే పాశ్చాత్యదేశాల చేతులలో ఉన్న పెద్ద రాజ్యం. సోవియట్ యూనియన్, జనశక్తులకు వ్యతిరేకంగా వేదికగా ఉపయోగించుకోవడానికి పాకిస్తాన్‌ను ఏమైనా సరే సంరక్షించుకోవలసిన పరిస్థితి పాశ్చాత్యసామ్రాజ్యవాదులకుపట్టింది అందుచేతనే పాకిస్తాన్‌లోనూ, చుట్టుప్రక్కలా సైనికనియంతృత్వాలు.

ఇంతేగాక, భారతదేశ విశేషాంగ విధానం, తటస్థదేశాలలో గొప్ప పాత్ర వహించిందనీ; బాగ్దాద్ కూటమిలోకి, ఆగ్నేయాసియాకూటమిలోకి సామ్రాజ్యవాదులు చేర్పించిన దేశాలలోని ప్రజలపై శక్తివంతమైన ప్రభావం కల్గియుందనీ, పాశ్చాత్య రాజకీయవేత్తలు గ్రహించారు. అందుచే వాళ్లు తమ పాతపద్ధతిని మార్చుకొన్నారు. భారతదేశ తటస్థ విధానాన్ని గౌరవించుతున్నట్లు నటించారు. దానితోటాటు తమ ఆర్థిక సహాయంద్వారా, ఆ విశేషాంగ విధానాన్ని మెత్తబరచడానికి పెద్దపెట్టున ప్రయత్నాలు చేస్తున్నారు

పాశ్చాత్యదేశ పత్రికలు

ఆసియాలో రెండవఅగ్రరాజ్యమైన భారతదేశానికి వ్యతిరేకంగా ఈ క్లిష్టమైన ఎత్తుగడలు సాగించుకున్న దశలో, భారతదేశానికి సరిహద్దు దేశమైన పాకిస్తాన్‌ను తమ గుప్పిటనుండి జారిపోనీయడం అంటే వారికి చాలా స్పష్టం భారతదేశంపై పైకంగా, రాజకీయంగా ఒత్తిడితెచ్చేందుకు పెద్ద సాధనంగా పాకిస్తాన్ సామ్రాజ్యవాదుల చేతులలోవుంది.

కమ్యూనిస్టు నియంతృత్వానికి వ్యతిరేకంగా ప్రజాతంత్రాన్ని రక్షించే యోధులమని చెప్పుకొంటూ పాశ్చాత్య సామ్రాజ్యవాదులు కాని ఇందులో పాకిస్తాన్‌లో ప్రజాతంత్రాన్ని హత్యచేయడానికి ప్రోత్సాహమిచ్చి నాయకత్వం వహించినది ఆ సామ్రాజ్యవాదులే

ఆవాహనం

త్రమోవగుంఠనమ్ముదాల్చి
సర్తిస్తున్నది రాత్రి
దీప్తికొరకు అనుక్షణం
ప్రాకులాడుతుంది ధాత్రి
యింకా ఎప్పుడు విరుగడ
మనకీ తామసి పీడ
యింకా ఎప్పుడు? ఎప్పుడు?
ఉదయాద్రిని వెలుగురేఖ
వెలసి ఉషస్విని రాక
అద్దమురేయి ఉషస్సును
అందిస్తామన్న ఘనులు
గడ్డైలెక్కి గుట్టుపెట్టి
నిద్దుర పోతున్నారు
గడ్డకట్టు చీకటిలో
మొద్దుబారినవి గుండెలు
పుడుగుబడిన సర్పాలా
పాట్లు పోయినవి బ్రతుకులు
రక్తమోడ్చి సాధించిన
మనజీవన సౌభ్యఫలం
ధనవంతుల యినుపగోళ్ళ
పంజాలకు చిక్కింది
గుట్టలవలె దారిద్ర్యం
మసచుట్టూ పేరుకుంది
గట్టూర్పుల ఆవిరితో
బ్రతుకు నిటలెత్తింది
స్వార్థపరుల కాలంలో
ప్రవహించెను వెలుగు రాక
మనకీ కన్నీళ్ళబ్రతుకు
యింకా యెన్నేళ్ళదాక
తూర్పున ఏతామైతే
కరరులెవరో రండి
వెలుగులు ప్రవహింపజేసి
బ్రతుకులు పండించండి.

— కౌముది

విశాలాంధ్ర

రచనాధిక:

దాసుడు

"కవులూరి"

భర్త చంద్రానికి సీత, భోజనం వడ్డించింది. ఎందుకో అతడు తన తమ్ముడు లాడుతూ, భోజనం ముందు కూర్చుని పళ్ళంకంక తీక్షణంగా చూచాడు, పళ్ళాచుట్టూ ఉన్న గిన్నెలపై వాటితీసి చూశాడు. ఆకలితో పళ్ళెముందు కూర్చున్న చంద్రానికి ఆకస్మికంగా ఆరిశాలు మంట నెత్తికెక్కింది ఆకోపానికి ఆకలి భయపడి పారిపోయింది.

"వెధవమొహాలు నన్నేను ఇవి తప్ప ఇంకేం దొరకలేదేం?" అంటూ ముందున్న పళ్ళాన్ని ఒక తన్ను తన్ని లేచాడు. అవునండి! లేకపోతే చంద్రంలాంటి భర్తకు, పాట్లకాయ కూరను, చారును, గోంగూర పచ్చడీనా?

"ఏం చెయ్యమంటావు? ఉన్న కూరలివి." అంది సీత.

"లేకపోతే తెప్పించి వండాలి" అన్నాడు ఉరుమురూ.

"ఈ ఊళ్ళో కొనేందుకు ఏం దొరుకుతాయి? వర్షం పడ్డప్పుడు మీరు పట్టుకు రాకూడదా?" అంతమాట అడుగుతుందా ఛర్తను సీత!

ఈ సమాధానం చంద్రానికొక చెంపపెట్టులా కన్పించింది "పెళ్ళాన్ని, దేవతలనాగాని, ఆడదానికి అలాగేవ్వకూడదు"దని పెద్దలంటారన్న మాట ఆ క్షణంలో అతనికి గుర్తుకు వచ్చింది. సీతచెప్పిందాట్లో తప్పేమీ లేకపోయినా, అతనికి, ఆమె అన్న ప్రతిమాట తనపైనిరుంచాలని చెప్పినట్లే భావించి, కోపంతో సీత జుట్టు పైకి పుచ్చుకున్నాడుగాని, అతని కేదో మళ్ళీ దయకలిగి ఈసారికి ఒక హెచ్చరికతో వదిలేసివెళ్ళిపోయాడు

చంద్రయువకుడే సామాన్యంగా చదువున్నవాడు. అనుకృతంలో పురుషుని పెత్తనం స్త్రీపై సాగిపోతూన్నట్లే, తనాడూ వాగిపోతూ ఉన్నా మన సమాజంలో, ఏరో అతనిలా ప్రత్యేక విజ్ఞానపు ఛాయలుంటేతప్ప, లేకపోతే పాత పరపడిలో చంద్రం కొట్టుకుపోవడంలో ఆశ్చర్య మేముంది?.....పురుషుని ఆధిక్యభావం అతనిలో గతంలో ఎక్కడో నిద్రాణమై ఉంటూంటేనే. తనయిష్టం అతణ్ణి మేల్కొల్పి, అతణ్ణి సీత విషయంలో నిత్యం హెచ్చరిస్తూనే ఉంది. చంద్రం మనస్సు మాటన వాదని భార్యకు లొంగిపోవడానికి అంత బలహీనపడుతున్నారా ఏం? ...ఆ హెచ్చరికను గమనించి, ఆ భావాన్ని ఆచరణలో పెట్టకపోతే పురుషజాతికే తీరని కళంకం తెచ్చి పెడుతున్నానని, తీరని ద్రోహం చేస్తున్నానని భావించేవాడు, చంద్రం ఏమనుకున్నారో! అందుకే జోలో, "స్త్రీలకు స్వాతంత్ర్యాయిస్తే కుంఘం నాశనం" అయిపోతుందని, పురుష జాతి ఆధ్యాత్మతై పదుమలు చిగించిన వారంతా, చంద్రాన్ని కళ్ళకించి, అతణ్ణి పుష్పమాలాలంకృతుని చేసి, సన్మానసభలో అతనికి కృతజ్ఞతాంజలులు అర్పించాలని తీర్మానించారు! ఎంత అదృష్టవంతుడండం అంటే చంద్రం!...అంతమాత్రాన మిగతా పురుషులకు పెద్ద తప్పువచ్చి, ఆడవాళ్ళకు వెనకేసుకువచ్చి, చివరకు పంచాయంగదళంగా కొంతమంది తయారయ్యారాయె ఖర్మం! అది చంద్రం, అతని గుణపుంజపు అన్నానికి ఎంతో కోపాన్ని తెప్పించింది...అయినా ఎవరైనా ఏంచేయగలరు? ... కాలం మారిపోతూనే ఉంది ... అయితే చంద్రం, మారే కాలప్రవాహం వెంట కొట్టుకు పోతున్నడనుకున్నారేమో? ... అంత మంచిపని - కాదు పారబాటు పని- ఎన్నడూ చేయడని తెలుసుకోండి.

ఒకరోజున చంద్రం యింటికి వచ్చాడు.

"బసేయ్" అని పిలిచాడు...ఇది వరకు ఒకోసారి "సీతా" అనో, లేక "నిన్నే" అనో దయతలచి పిలిచేవాడు...దయతలవస్తూంటే, సీత మరీ నిర్లక్ష్యపోతోంది!

చూశారా మరి!...వెంటనే వచ్చింది కా?...కాలేదు.

"ఒసేయ్...ఎక్కడ చచ్చావ్?" అని యింటి పెంకు లెగిరిపోయేట్టు అరిచాడు.

వంటిల్లో, కిడ్డపు పాలిస్తూన్న సీత, "వస్తున్నా" అని సమాధానం చెప్పింది కాని, రాలేదయూ చూశారా! ఆడదానికింత పొగరా!...అందులోనూ, ఇంటికిగవర్నరయిన చంద్రం గారు పిలిస్తే, ఆడ 'ఫ్యూన్' అయిన సీత రాకపోవడం క్షమించరాంది గా కన్పించింది

అతడు సీతను పెకక్కుంటూ వెళ్లేప్పటికి, సీత పాలిస్తున్నట్లు చూచాడు.

"బాబుకు పాలిస్తున్నానండీ" అంది గబగబ కణకుతూ సీత చూచాలా ఎంత అదుపాజ్ఞల్లో పెట్టాడో మరి!

అయినా, తిరిగి సమాధానం చెప్పడం ఇంటి గవర్నరయిన చంద్రానికి తిరస్కారంగా సే కన్పించింది 'తప్పయిందండి క్షమించండి' అన్న ధోరణియే కన్పించదే సీత ధోరణిలో! అందులూ, సీతకు, ఇంకా విశాలభారతదేశంలోనూ, మెంగువ సేవాడు కొరక్కపోతే, చంద్రానికి అయిదేళ్ళు, రెండేళ్లాలిచ్చి తన భర్తగా కొనుక్కుని మరీ తెచ్చుకుంటే!... భార్యాం కొనుక్కున్న బానిస,బానిసగానే నిర్వచించవలసి వుండడానికి దేనేవాడు... అట్లాగంటే, చంద్రం అట్లాగే అనుకుంటేనే కొంపతీసి! ... ఆ! అక్కడే మరి చంద్రం గొప్పతనమంతా!... చంద్రాన్ని కొనుక్కున్న సీత, చంద్రానికి బానిస తేలాసా!...చూచారా! మరిచంద్రం గొప్పతనం!

మరి అతనితోడు పిలిస్తే తిరిగి ఎంధారామా!...అన్నెన్న! పిల్లకు పాలిచ్చే సీతను, పెడబాకేశాడు... బాదడంలో తనకుడబ్బు కావాలన్నాడ డోయ్!...సీత ఏడుస్తూనేవుంది. అయినా కేరం మరి!...తన చెయ్యి నొప్పిపెట్టేవరకూ కొట్టి కిల్లిపోయాడు ఇంత ఘనంగా, పురుషుల ఆధిక్యతను నిలబెడుతున్నాడు గనకనే, అతని గుణవర్గానికి తగిమోద అంత అమితప్రేమ.

సీత కనులొలకల నుండి నీరు ధారగా ప్రవహిస్తున్నాయ్. కార్యరత్నమని పిలుస్తున్న చంటిబిడ్డ కిద్రపోయింది. దీనంగా, దిగులుగా, వ్యథిత హృదయంతో, నిసీల ఆలోచనలో బంతుల్లా వ్రేలాడుతున్న నక్షత్రరాజులవంకచూస్తూంది, ప్రతి అంతా తనవంక చూచి పరిహాసిస్తోందన్నట్లుగా సీత మరింత వెక్కివెక్కి ఏడుస్తోంది.

"నేను మీకేం అపకారం చేశాను? మీగావిధంగా నన్ను ఎందుకు పరిహాసిస్తారు?...నన్ను చూస్తే మీకు జాలి కలగడంలేదా?" అన్నట్లు సీత నక్షత్రాలను చేరుకుంది.

ఇంతలో తనఆర్తేడ్డ కొడుకుకచ్చి "ఎందుకమ్మా! ఏడుస్తున్నావ్?... మళ్ళీ నాన్న కొట్టాడా?" అని అమాయకత్వపు కనులతో అడిగాడు

"లేదుబాబూ లేదు" అంటూ తన కండ్లను తుడుచుకుంది.

"అమ్మా, నాన్నకుంచివాడు కాదు కదూ!...నేనే పెద్దవాణ్ణయితే, నిన్ను కొట్టనిస్తానా?" అన్నాడా పసిబాలుడు.

అర్థమాకుర్థమా మరుగని ఆ అమాయక పసిహృదయంలోనుండి వచ్చిన ఆ ఊరడింపుమాటల్లో, విశ్వమంతా తన్నూరడించిందనుకుంటూ ఆ చిన్నిబాలుడు తన్నిహృదయాని కెంతో మహానందాన్ని కల్గించాడు

చంద్రం తన ఆధ్యాత్మా కార్యక్రమాన్ని ముందుమాటలతో ప్రారంభించి, నత్యలతో సాగించి, చివరకు కార్యక్రమంతో అంతంచేస్తాడో? చంద్రానికి రానురాను భార్యయందు వైముఖ్యం ఎక్కువవుతూంటడమేగాక, మలకన భావం, హీనభావం, నానాటికి కృశించి రాగాన పడుతూండడానికి కారణం?

చంద్రం ఆ విషయాన్ని గురించి, పరిశోధించి, పరిశోధించి తెల్సుకున్నాడు మీకు తెలుసునో లేదో! అతడు ఇని పెట్టిన పరిశోధన సారాంశం, బహుశా నృత్నిక్ కనిపెట్టిన శాస్త్రజ్ఞులకు కూడా పాధ్యం కాకపోవో!... అంత గొప్ప పరిశోధన! నీకు మాట్లాడే ప్రతి మాటలోనూ, చేసే ప్రతి పనిలోనూ ఒక లోపాన్ని చూడడమనేది అతడు పరిశోధించి తెల్సుకున్నాడు. అతనిలో చూచ్చుండగానే ఎంత మార్పు! తనలో కల్గిన మార్పునే సీతలో చూచి ఆమెలో వచ్చిన మార్పుగా చిత్రించుకుని తనకు కాకలసిన డబ్బునూ, ఆనందాన్నీ యువతుడం తీదని తనపురుషాధ్యాత్మను ధిక్కరిస్తోందని భావించుకుని ఈ దెబ్బల కార్యక్రమాని కుపక్రమించాడు సామాన్యమా ఈ విషయం!

అంతేకాదు.నివాహంనాటి అందం మూడు సంవత్సరాన్నరనాటి అందం, సీతలో అతని కనిపించడంలేదు. సీతలో గతంలో కన్పించిన కోమలత్వం, లాలిత్యం, ఇప్పుడతని కండ్లకు కన్పించడమే అతడేం చేస్తాడండి మీరందరూ అక్కడ ఉంటేనే కేకుకు పడకాకుగాని!

2

కట్టణమేమో, రాత్రి అయినా, సందడికేమాత్రమూ లోటు లేదు. మొదటి ఆట సినిమా వదలిపెట్టే సైరన్ వచ్చిందని, జనం సినిమాకు వెళ్లాలని ఆశ్రయిత అడుగుతున్నారు ఇంటి వద్ద సైరన్ చూచుకు బయట్నేవినాళ్ళు నెమ్మదిగా నడచుకుంటూ పోతున్నారు. అందులోనూ, రోజులనుబట్టి స్త్రీలుకూడ సినిమాలకు వెళ్ళడం అలవాటైపోయింది గదా? స్త్రీలు వదులుకోరాంటే, వారిని గురించి వీళ్ళకు ఖ్యాఖ్యాలు చెయ్యకుండాపోవు వారిపై జోకులు విసుక్కు, విమర్శకు డానూ ఉంటే, తమ పాండిత్య ప్రదర్శనావకాశం జారిపోయినట్లే తలుచుకుని మాట్లాడవలసిన అనుకూత్యకుంతా x x x లో కలిసిపోతున్నట్లు భావించే కొంతమంది యువకులు. కోపకు చెందిన ముగ్ధుడు యువకులు నడుస్తున్నారు. వారికి ముందున కొంచెందూరంలో, ఒక స్త్రీ నడుస్తూంది. ఆమెకు కొంచెం ప్రక్కగా ఒక యువకుడు నడుస్తున్నాడు.

ఆ ముగ్ధుడు యువకులు ఆ స్త్రీ విషయం తెలిసే ఉండవచ్చు నేమో!

"తీరికేం దక్కట్టిందిగా" అన్నాడొక యువకుడు.

"ఆలే! ఇంకా కేలమీకే నడుస్తోంది?"అని మరొకడు అంటూంటే, ఆ స్త్రీ తనలో తాను నవ్వుకుంటూ, నెమ్మదిగానే నడుస్తూంది. ఆ మెప్రక్కగానే ఉన్న యువకుడు, ఆమె వైపుకంక చూస్తున్నా డప్పుడప్పుడు. వాళ్ళమాటలాయువకునికి సుకరాలూ గట్టటం లేదు.

ఆముగ్ధుడు యువకులు సరోజంకూ గొంతూ లేకుండా, నెమ్మదిగా కూడ కాదు, బిగ్గరగానేమాటలు అంటున్నా వాళ్ళ మాటలకేం లక్ష్య పెట్టడం లేదు ఆస్త్రీ. అలాంటి యువకులకు మంచి, చెడులతో నిమిత్త మేముంది గదు?...స్త్రీ కనుపిస్తే, చులకనగా మాటలుగు మాటలంటే చాలా వాళ్ల సరదా తీరిపోతుంది! అంతటితో వాళ్లు ఊరుకుంటారా?

"అబ్బ! ఇదోజుజోజుకు పడుచుదై పోతూండిరా" అన్నాడు ఒకడు.

ఆమాట కామె లోలోన మురిసిపోతూ, నడకలోనల వయ్యారాన్ని పెంచింది. ఆరోడ్డుపై ఒయ్యారాన్ని ఒలకపోస్తోంది.

"అబ్బ!ఏంనడుకండి!.. జాగ్రత్త! పడేవు. అన్నాడు" మరొకడు.

ఆ మాటతో ఆ యువకుల వాళ్ళలోవాళ్ళు విరగబడి నవ్వుకున్నారు ఆమెకన ప్రక్కనున్న యువకునితో "నేను బాగా ప్రాక్టీసు పోతున్నాని తెల్సుకోవోయ్." అందామె

"ఎవరోన్ని నాలుగుపెక్కలున్న వాణ్ణి పట్టినట్లుంది. ఎక్కడా

(మిగతా 5 వ పేజీలో)

పాకిస్తాన్ దేనిని ఈ నీచకృత్యాలు వారేలా సమర్థించుకుంటారో, తన ప్రజలకు ఎలా నచ్చజెప్పారో చూడవలసి వుంది.

టైమ్స్ (లండన్) పత్రిక తన సంపాదకీయంలో, పైనిచ్చిన తీరుగు మాటను ప్రశ్న సంధించుతూ ఇలా వ్రాసింది: "పాకిస్తాన్‌లో తీవ్రతరమౌతున్న రాజకీయ సంక్షోభం దేవ సెత్తిన ప్రశ్నకు ధైర్యవంతమైన, శక్తివంతమైన జవాబు ఇది."

పాకిస్తాన్‌లో "ప్రజాతంత్రం శాశ్వతమయింది" అని అనుకోడం తప్పుకాదు, అసలు అక్కడవున్నది ప్రజాతంత్రపునీడ (నీడ) అని మాంచెస్టర్ గార్డియన్ పత్రిక వ్రాసింది.

న్యూయార్క్ టైమ్స్ ఇలా సంపాదకీయం వ్రాసింది:

"రాజ్యాంగచట్ట ప్రభుత్వాన్ని రద్దుచేసి దాన్ని స్థానే మార్షల్‌లా ప్రభుత్వాన్ని ప్రవేశపెట్టడాన్ని, సిద్ధాంతరీత్యా మేము విరుగించుకొంటాము.

...పాకిస్తాన్ విశేషాంగ విధానాలు, వాగ్దానాలు మారబోవని హామీఇస్తున్నారు. ఇదంతా మంచిదే.

...ప్రస్తుతానికి మనం నిర్వహించాలి. పాకిస్తాన్‌పట్ల మన అభిమానం, సౌహార్దభావమూ ఇంకా అలాగేసాగుతూనే వుంటుందని క్లిష్టతరి స్థితిలోనున్న పాకిస్తాన్‌కు హామీ ఇస్తాయి"

ఆసియా ప్రజల కోరిక సంప్రదాయానికి, స్వభావానికి ప్రజాతంత్రం సరిపోదనీ, వారికి కావలసిందల్లా బిట్టి మనిషీ, సమర్థవంతంగా అతని పరిపాలనా అనిపాశ్చాత్య పత్రికలు పేలుబుచ్చిన స్వాసాధారణ ధోరణి

నెహ్రూ మొదటి ధోరణి

పాకిస్తాన్‌లో మొదటిదశనుబాటు జరిగినపుడు పండిట్ నెహ్రూ దానిని అపార్థం చేసుకొని, దాని నిజ ప్రాముఖ్యాన్ని తగ్గించి చెప్పారు. అది ప్రధానంగా పాకిస్తాన్ ఆంతరంగిక విషయం అని అన్నారు. భారతదేశం మహాత్మా గాంధీ పెంపొల్పిన పంథాను అనుసరించుకున్నదనీ, మనం ఆ విధంగా ప్రజాతంత్రాన్ని సంరక్షించుకొని ముందుకు పోతామనీ, పాకిస్తాన్ అలాగాక ముస్లిమ్‌లీగ్ పాలనలోనికి వచ్చిన కేవలపాలుతత్వంపై ఆధారపడిందనీ, అందుచే సహజంగానే అక్కడ ప్రజాతంత్రం అంతమయిందనీ భావించారు.

మిత్రవాదుల అధికార పత్రిక ఐన "హిందూస్థాన్ టైమ్స్" ఉక్కుమనిషి పరిపాలన స్థిరమైన ప్రభుత్వానికి దారితీసుకలదనీ, భారతదేశంలో సంబంధాలు అభివృద్ధి చెందగలవనీ ఆశించింది. సోవియట్ యూనియన్, చైనా, భారతదేశం, అరబ్బు దేశాలతో సంబంధాలను అభివృద్ధి చేసుకోవాలని మీర్జా చేసిన కపట ప్రకటనను ఉన్నదున్నట్లు నమ్మే ధోరణి ఏర్పడింది.

నేరంనుంచి తప్పుకోడానికి సామ్రాజ్యవాదుల డొంగ సాక్ష్యం

గతవారంలో పత్రికా విలేకరుల సభలో ప్రసంగించినపుడు, నూటిగా అడిగిన ఒక ప్రశ్నకు జవాబిస్తూ, "పాకిస్తాన్‌కు అమెరికా యిచ్చిన సహాయం, పాకిస్తాన్ రాజకీయ ఆర్థిక స్థితులకు జారిపోకుండేందుకు తాను భావించడంలేదు" అని అన్నారు.

ప్రశ్న: "పాకిస్తాన్‌కు ఇకముందు పైనిక సహాయం ఇవ్వకపోవడం బ్రిటన్, అమెరికాలకు నివేదించే విషయం ఆలోచిస్తారా?"

శ్రీ నెహ్రూ: "లేదు. మేము విషయం ఆలోచించడంలేదు."

పాకిస్తాన్‌లో సామ్రాజ్యవాదం నేరంనుండి తప్పుకోవడానికి ఇది స్పష్టంగా సహాయపడుతుంది.

త్వరలోనే దుష్టశేషలు విరుచుకుపడింది. మీర్జాను అనుసరించారు. ఆయూబ్. పూర్తిగా వైద్యంమీద ఆధారపడి వున్నవాడవడంచేత ఆయన స్పష్టంగాను, మొరటుగాను మాట

అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవాల్లో ఆంధ్ర విద్యార్థులు

కేంద్ర విద్యాసంస్కృతిశాఖ ఆధ్వర్యమున పంచకు అంతర్విశ్వ విద్యాలయ యువజనోత్సవాలు న్యూఢిల్లీలోని "టాలటోరా గార్డెన్స్" ఆవరణలో ప్రకృతి ప్రసాదించిన చల్లని తరుచ్ఛాయలక్రింద ఆగస్టు ఐదు 27 నుండి నవంబరు 5 వరకూ జరుగ ప్రదరంగా జరిగినవి. పదిరోజులపాటు జరిగిన ఈ వుత్సవాలలో 34 విశ్వ విద్యాలయాల తరఫున దాదాపు 1600 మంది విద్యార్థి కళాకారులు పాల్గొన్నారు.

ఆవరణమంతా సర్వాంగ సుందరంగా అలంకరించ బడింది. తీర్చిదిద్దిన ఒక వీధికి రెండు వైపుల వివిధ విశ్వ విద్యాలయాల పతాకాలు, చిహ్నాలు చూడ ముచ్చట గొలిపే విధంగా అమర్చబడినవి. వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన విద్యార్థులు, విద్యార్థినులు వారి వారి ప్రాంతీయ దుస్తులను ధరించి ప్రత్యేక అలంకరణలతో ఆ ప్రదేశమంతా కనుల పండువ చేసారు. భారతదేశాన్ని ప్రతిబింబించే విధంగా అటు హిమాచలం నుండి జమ్మూ-కాశ్మీరు విశ్వవిద్యాలయంతో ప్రారంభమై ఇటు కన్యాకుమారి చేరువ నుండి కేరళ విశ్వవిద్యాలయం వరకు నాలుగు విశ్వవిద్యాలయాలను మినహాయిస్తే అన్నీ పాల్గొన్నాయి. భారతదేశం మొత్తం రూపంలో ప్రత్యక్షమయి దిక్కుకొకటే

ఉత్సవాల ఉద్దేశం

దేశంలోని వివిధ ప్రాంతాల విద్యార్థులను ఒకచోట చేర్చి వారిలో అణగి మణగి నిద్రాణమైయున్న ప్రతిభా వ్యుత్పత్తులను ప్రదర్శించుకోడానికి అవకాశమిస్తుడమే ఈ ఉత్సవాల ప్రధానోద్దేశం. అంతేగాక వివిధ ప్రాంతాల విద్యార్థులు ఒకరినొకరు సక్రమంగా అర్థంచేసుకొని సత్సంబంధాలను ఏర్పరుచుకోవాలన్న సదుద్దేశంతో కేంద్రవిద్యాసంస్కృతిశాఖవారు ఈ కార్యక్రమాలను ఏర్పాటుచేస్తున్నారు

విద్యార్థులను ఉత్సాహపరచి వారిలో లలితకళాజిజ్ఞాసను పురికొల్పేందుకుగాను ఈఉత్సవాలలో పాల్గొన్న విద్యార్థులకు కొన్ని 'అవార్డులు' ఇవ్వడం పరిపాటి. నాటిక, నృత్యం, సంగీతం, బృందగానం, బృందనృత్యం, వాద్య సంగీతం, హిందీ వక్తృత్వం, చిత్రలేఖనం, ఫొటోగ్రఫీ మొదలగు వాటిలో పోటీలు నిర్వహించారు. ఇదిగా 'సింపోజియం' (అభిప్రాయ వేదిక) అనే భాషా క్రింద నేటి విద్యార్థులకు సంబంధించిన ముఖ్య విషయములపై విశ్వవిద్యాలయమున కొరి తరఫున విద్యార్థులచే ఉపన్యాసాల ఏర్పాటు జరిగాయి.

ఆంధ్రరాష్ట్ర ప్రాతినిధ్యం

ఈ సంవత్సరం ఆంధ్రదేశం తరఫున ఆంధ్ర, ఉస్మానియా విశ్వవిద్యాలయాలు రెండే పాల్గొన్నాయి కారణాలు తెలియవుగాని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఈ ఉత్సవాలలో పాల్గొనలేదు

ఈ రెండు విశ్వవిద్యాలయాలనుండి సుమారు 100 మంది విద్యార్థి, విద్యార్థినులు పాల్గొని ఆంధ్ర జాతీయ కళా సంస్కృతులను ప్రదర్శించారు.

27 వ తేదీ రాత్రి అన్ని విశ్వ విద్యాలయాలవారు కొన్ని ప్రత్యేక ప్రదర్శనలు గావించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంవారి వయోలిన్ వాద్య సంగీతాన్ని కుమారి సత్యవాణి వినిపించింది

28 వ తేదీన భారతదేశ పూర్వ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర అనే విషయం పై సింపోజియం జరిగింది. ఢిల్లీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ వి. కె. ఆర్ వి రావుగారు అధ్యక్షత వహించారు 'సింపోజియం'లో పాల్గొన్న వారికి అవార్డులు ఇచ్చారు. తరువాత "విద్యా విధానంలో పాఠ్యేతర కార్యకలాపాల పాత్ర", "రాజకీయసమస్యలపై విద్యార్థులదృక్పథం" అనే రెండు సింపోజియములు జరిగాయి అందులో మొదటి దానికి కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి రెండవ దానికి కేంద్ర విద్యాశాఖ మంత్రి అధ్యక్షత వహించారు. ఇవి ఉపన్యాసవేదికలుగా గాక నిజమయిన చర్చావేదికలుగా ఏర్పాటు చేయబడి వుపయోగపడినవి

31 వ తేదీన బృందగానం జరిగింది. అవార్డులు వచ్చిన ఉత్తరప్రదేశ్ విశ్వ విద్యాలయాలబృందగానాలతోపోల్చుకున్నపుడు మనదక్షిణదేశపువిశ్వవిద్యాలయాలవారు సామూహిక కార్యక్రమాలలో తమ కళాప్రతిభన్ని సమర్థవంతంగా ప్రదర్శించలేకపోయారనే చెప్పాలి. ఉత్తర ప్రదేశ్ విశ్వవిద్యాలయాలవారు సామూహిక కార్యక్రమాలలో కొన్ని ప్రమాణాలను ప్రదర్శించారు.

వాద్య సంగీతంలో పాల్గొన్న పదహారు సంవత్సరాల విజయవాడ కళాశాల విద్యార్థి చిరంజీవి సీతారాం వేణుగానంలో తన ప్రతిభను ప్రదర్శించాడు

అదేరోజు రాత్రి రాజమండ్రి కళాశాల విద్యార్థిని కుమారి మీనాక్షి భరతనాట్యాన్ని ప్రదర్శించింది

నవంబరు 1 వ తేదీన ఆంధ్ర ఉస్మానియా విశ్వవిద్యాలయాలవారు కలసి ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవాన్ని జరుపుకున్నారు. అదే సాయంత్రం ఢిల్లీ ఆంధ్ర సంఘం వారు ఏర్పాటుచేసిన సభలో ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు ప్రదర్శన లిచ్చారు.

నవంబరు 2 వ తేదీన శాస్త్రీయ సంగీతంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం తరఫున శ్రీ ఎ వి ఎస్ కృష్ణారావు, కుమారి కళావతులక్ష్మణ్ గారలు పాల్గొన్నారు ఇద్దరూ క్రితం సారి యువజనోత్సవాలలో అవార్డులు పొందినవారే కొన్ని స్థానిక దినపత్రికలు వీరి సంగీతాన్ని ఉత్తమమైనదిగా వ్యాఖ్యానించాయి

మూడో తేదీనాడు జరిగిన వాద్య సంగీత పోటీలలో రాజమండ్రి కళాశాల విద్యార్థిని కుమారి సత్యవాణి పాల్గొని తన వాయులీన సంగీత కౌశలక్రమంద్వారా అవార్డును పొందగలిగింది. ఆనాటి సాయంత్రం ఢిల్లీ విశ్వవిద్యాలయ ఆంధ్ర విద్యార్థుల ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థుల గౌరవార్థం తేనీటి విందు ఏర్పాటు చేశారు ఈ సభలో కొన్ని కళా ప్రదర్శన లిచ్చారు.

నాల్గో తేదీన 'మనస్తత్వాలు' అనే నాటికను ప్రదర్శించారు.

ఈ ఉత్సవాలకొరకు ఆయా ప్రాంతాల రేడియో కేంద్రాలవారు ముందుగానే రేడియో నాటికల పోటీలు నిర్వహించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం తరఫున విశ్వవిద్యాలయ కళాశాల విద్యార్థి శ్రీ గొల్లపూడి మారుతీరావు వ్రాసిన 'అనంతం' అను నాటికను రికార్డు చేశారు. ఈ నాటికకు అవార్డు వచ్చింది.

అన్నిటికంటె ఎక్కువ అవార్డులు పొందగలిగింది ఫోటోగ్రఫీ. ఆంధ్ర విశ్వ విద్యాలయానికి ఫొటోగ్రఫీలో మూడు అవార్డులు వచ్చాయి ఇందులో ఇద్దరు విద్యార్థులు త్రియుతులు ఉమామహేశ్వరరావు, ఉదయభాస్కరరావుగారలు రాజమండ్రి కళాశాలకు చెందినవారు. మరొకరు విశాఖపట్టణం ఏ. వి. యన్. కాలేజీకి చెందిన శ్రీ కృష్ణమోహన్‌గారు.

ఆఖరురోజు కేంద్ర హోంశాఖా మంత్రి పండిట్ గోవిందవల్లభపంత్ బహుమతులు పంచిపెట్టారు. ఆరాత్రి ఢిల్లీ ప్రజలకోసం ప్రత్యేక ప్రదర్శన లివ్వబడ్డాయి.

'కవి సమ్మేళన' అనే పేరుతో అప్పటికి వారు ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం యీసారి ఒక కొత్తదనం.

సూచనలు

ఈ ఉత్సవ కార్యక్రమాలను సింహావలోకనం చేసినట్లయితే కానూనాను ఇవి నుతిమారిన పోటీ దృష్టితో నిర్వహించ బడుతున్నట్లు కన్పడుతుంది. వివిధప్రాంతాలనుంచివచ్చిన విద్యార్థులందరూ కలసిమెలసి తిరుగుతూ పరస్పరం అభిప్రాయాన్ని వ్యక్తం చేసుకోవలసిన తరుణంలో ఎక్కువశాలు రిహార్సల్‌కు మినహాయించడం ఒక అలవాటుగా వుంటున్నది. కేవలం అవార్డులు కోసమే వచ్చినట్లు సరుతపడాలా ఇతరులతో కలసి మెలసి తిరగడానికే లేకుండా పోతోంది ఆ యా విశ్వ విద్యాలయ బృంద నిర్వాహకులు కూడా ఇట్టి వాతావరణం సృష్టించడం దురదృష్టకరం.

కాగా యీ ఉత్సవాల్లో దక్షిణ దేశపు నాటికల నన్నిటిని ఒకేరోజున ఏర్పాటు చేయడం బాగుండలేదు అందువల్ల స్థానికులు ఎక్కువమంది హాజరుకాలేదు. ఇట్టి ఏర్పాటువల్ల విద్యార్థులలో ఒకవిధమైన విభాగాన్ని కూడా సృజించి నట్లవుతుంది. కనక ఈ పద్ధతి మానటం మంచిది.

ఉత్సవ ప్రదేశంలో పొద్దస్తమానం రెండు దూరదర్శన యంత్రాలు ప్రకటనలు చేస్తూ చెవులు గింగురు మనేటట్లు మారుమోగడం బాగుండలేదు. కొన్ని స్థానిక దినపత్రికలు వ్యాఖ్యానించినట్లు ఇవి ఉత్సవ వాతావరణాన్ని మరుగుపరచి 'మేలా' వాతావరణాన్ని సృష్టించాయి

ఏవి ఎలావున్నా అన్నివిశ్వవిద్యాలయాలవారు క్యాంపునుండి తిరిగి తమ ప్రాంతాలకు వెళ్ళిపోయేటప్పటికి సన్నివేశం భగ్నంపరానికి. పదిరోజుల పాటు కలసిమెలసి చెట్టపట్టాలు వేసుకొని తిరిగినవారందరు ఒకరిదగ్గర ఒకరు సెలవుతీసుకొని వెళ్తుంటే చెమ్మగిల్లని కళ్ళు, మూగవోని వ్యథ యాలు లేవు.

ఆంధ్ర ఉస్మానియా విశ్వవిద్యాలయాలు ఆంధ్రుల కళా సంస్కృతులను చక్కగా ప్రతిఫలింపచేయడంలో చాల వరకు కృతకృత్యులైనట్లే చెప్పవచ్చు ఈ విధంగా మనకీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింప చేసిన విద్యార్థి విద్యార్థినులు ఎంతయో అభినందనీయులు ఈఉత్సవాలలో పాల్గొన్నవారు ఇతోధికమైన కళాసాధన కొనసాగించి ఇనుమడించి కూడా ఆంధ్ర కళాకుశలత్వం నూత్నశోభతో అలంకరించ గలరని ఆశిద్దాం

శ్రీ వి. రామకృష్ణాచార్యులు

అధ్యక్షుడు, ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థి యూనియన్.

మేనేజర్ల అక్రమ చర్యలు

(4 వ పేజీ తరువాయి)

అందుచే ఎట్టి విచక్షణ లేకుండా అందరు వుద్యోగులకు ప్రతి నెలా మొదటి తేదీ జీతములు చెల్లించబడవలెను నిర్ణయించబడిన పని గంటలు మించి ఎవరిచేతను పని చేయించుకోరాదు. అత్యవసరమైనచో ఓవర్‌టైం అలవెన్సు యిచ్చిమాత్రమే పని చేయించుకోవలెను. జవానులతో ఇండ్లవద్ద బట్టీలకిరీ చేయించుకొనటం వెంటనే మానివేయాలి

రూల్సు ప్రకారం ఏ వుద్యోగికి కనీసం ఎనిమిదు ధరావత్తు అవసరమో అంతే వుంచుకొని మిగతా మొత్తములు వెంటనే వారికి తిరిగి యిచ్చివేయవలెను. ధరావతుల విషయమై సరియైన రూల్సు నిర్ణయించి ఆ రూల్సుప్రకారం అధికారులు నడుచుకోవలెను. కాని పక్షపాతమును చూపరాదు. ఉదాహరణకు ఆఫీసు గుమాస్తాలకు వందరూపాయలు మాత్రమే ధరావత్తు అయిననూ ఎంతోమంది గుమాస్తాలకి 200 రూపాయలు కట్టించి కాంట్రాక్టు ప్రకారం వారు రెండు సంవత్సరాలు సర్వీసు పూర్తిచేసిన పిదప కొందరికి ఆ పైకంచెల్లించి మరికొందరికి వారి మనుచేతుకయున్నారు. కాన వెంటనే ఆధరావత్తులు వాపసు చేయవలెను. ముగిసిపోయిన ఖాతాలకు వుద్యోగుల క్షేమనిధికి కట్టవలెను.

ఉద్యోగులు ఆఫీసు పనుల పై బయటకు పోయినపుడు రిజిస్టర్లు వగైరా వారికి అగు ఖర్చులు వారికి యిచ్చుటలేదు గాన కంటెన్జన్సీ బిల్లులు గొరించవలెను.

ఒక వుద్యోగికి మరియొక అదనపు పనిని వప్పగించినపుడు ఆ కాలంలో అడిషనల్ డ్యూటీ అలవెన్సు అతని జీతంతో కాల్చకుండా చెల్లించవలెను

యస్. జి. టి. లకు వలె వుచిత విద్యా, వైద్య సౌకర్యములు ఏర్పరచు యీ పాలిటీలో లేవుగాన వెంటనే తగు సౌకర్యములు కలిగించవలెను.

ఉద్యోగులందరూ జేబీత వస్త్రములే ధరించవలెనని క్రొత్త నియమమును యీ మధ్యనే ప్రజేశ పెట్టినారు గాన అందరు వుద్యోగులకు జేబీత వస్త్రములు సమం ధరకు ఇవ్వవలెను

పూర్వం రూపాయకు ఒక అణా లాభం వచ్చియున్నది. ఇప్పుడు ఒక రూపాయకు 14 నయాపైసలు లాభం జేయుచున్నారుగాన, వ్యాపారాభివృద్ధికొరకై ఎంపోరియంలోని పనివారలకు నూటికి 2 రూపాయలు కమిషను యిప్పించవలెను.

ఉద్యోగులు ఎంతో ఓర్పు, వివేకము విధేయతలను కలిగి యున్నప్పటికీ కొందరు అధికారులు మానవత్వ మర్యాదలను మరచి ఉద్యోగులను దూషించుటంతో వారు దుఃఖపడి అసంతృప్తితో వారు దుర్భాషలాడి అనేకవిధముల బాధించుచున్నారు అట్టి అమర్యాదకరమైన చర్యలు వెంటనే ఆపుజేసి, ఉద్యోగులతో మర్యాదగా ప్రవర్తించవలెను.

రూల్సు ప్రకారం అధికారులు నడుచుకో ఒక ఉద్యోగికి ఒకవిధంగాను, మరియొక ఉద్యోగికి మరియొకవిధంగాను రూల్సును అన్వయింపచేయుచున్నారు కాన అధికారులు పక్షపాతబుద్ధి చూపక అందరు ఉద్యోగులకు అన్నిరూల్సు ఒకే ప్రకారం అన్వయింపచేయవలెను.

రూల్సుప్రకారం 55ఏళ్ళు నిండిన వారిని కొందరిని రిటైరు కానివ్వకు వుంచుటవలన కొందరికి ప్రమోషనుకు అవకాశములు లేగ్గినవి. కాన 55 ఏళ్ళు వయస్సు నిండిన అందరినీ వుద్యోగ విరమణ చేయించి, ఆ ఖాళీలలో క్రింది వుద్యోగులను ప్రమోటు చేసి నియమించవలెను. వయస్సు ఎళ్ళినవారిని ఎట్టి పరిస్థితులలోనూ, ఏ పదవులలోనూ నియమించరాదు.

సొసైటీ అధికారులు తమకు నచ్చిన అనేకమంది వుద్యోగులను పనిలోనుండి తొలగించుట, సస్పెండు చేయుట మొదలైన అనేక చర్యలకు పాల్పడియున్నారు. అట్టి ఉద్యోగులు ఎంతో బాధపడియున్నారు. కావియీనిటన్ సభ్యులైన యీక్రింది వారికి జరిగిన అన్యాయములను వెంటనే పునర్విచారణ చేయించి న్యాయము చేయవలెను.

కె. ఆర్. ఎస్ ఆంజనేయులు, వై. వి. సుబ్బారావు, కె. ఎల్. ఎస్. శర్మ, ఎ సత్యనారాయణ; కె. జి. కృష్ణమూర్తి, పి శ్యామసుందరం.

పైవారి మొదటి యిద్దరిని అన్యాయముగా పనిలోనుండి తొలగించారు సుబ్బారావు విషయంలో లేబరు కమిషనరుగారు తిరిగి

దాసుడు

(3 వ పేజీ తరువాయి)

భూమ్మీద అగడంలేదు" అన్నాడొకడు

"కనపడ్డంలా" అన్నాడు మరొకడు ఆమె ప్రక్కన నడిచే యువకునికి ముసుక్కుల్లా తగులుతున్నయ్. ఆ ముగ్ధురి యువకులు వట్టి మూర్ఖులనుకున్నాడు "ఆడదంటే పిల్ల కింత అలుసా? ఇంత హీన భావమా?" అన్న భావం, అతణ్ణి ఉద్రిక్తుణ్ణి చేసింది. కోపం పట్టగానంతగా అతనిలో విజృంభించింది. వెనక న్యాయశాస్త్రం అతని కడ్డు పడిందికాని, లేకపోతేనా; ఆయువకుడా క్షణంలో వాళ్ళ ముగ్ధురి పీలను తన స్వహస్తాలతో ఆ నడి రోడ్డుపై అమాంతంగా నలిపివేసి, స్త్రీ అంటే తన కున్న గౌరవ భావాన్నిచాటి తన వీరత్వాన్నికూడా ప్రదర్శించేవాడే! పైపెచ్చు యీ చట్టాలు అతనికి దొరికిన ఒక సదవకాశాన్ని పోగొట్టడమేగాక, అతని చేతికి బంకెర్లుకూడా వేశాయ్! ఈ చట్టాలన్నీ చెడ్డవాళ్లకే రక్షణ కల్పిస్తున్నయ్యనుకున్నాడు.

"కాడీంక్ - " అనికోనబుకున్నాడు ఇక ఆమెకవిన్పించింది. "పోనిద్దురూ! పోకిరీవచ్చినోళ్ళకేముంది? వాగి వాగి వాళ్లే ఊరుకుంటారు" అని అతని కోపంపై నీళ్ళు చల్లింది. దాంతో ఆమెపై గౌరవముంచి, వాళ్ళపై దయి చేసుకోకుండా ఊరుకున్నాడు

ఈ యువకుని ఉద్దేశించి-

"ఈ విశాల ప్రపంచంలో ఈ పడుచే కావలసి వచ్చిందా వాయనా-?" అన్నాడువారిలోఒకడు

తాను పెద్దరుసిఖిలా, మరొకడు "పోనియ్యండ్రా - అతమిటిక్రేసు! క్రేమరా!" అన్నాడింకొకడు వెకిలిగా.

ఈ మాట లాయువకుణ్ణి ఉద్రేకపరిచినాయ్ నడిచే వాడాగి, వాళ్ళ వంకచూశాడు "నిన్నూ ఎన్నూ లేని వాళ్ళకేముంది?" అని అతని దయి పట్టుకుని ఆమె ఆపింది పౌరుషవతుడు 'అంతేలే' అని ఆగిపోయాడు

"నువ్వన్నది నిజమేలే" అని వాళ్ళ ముగ్ధురూ చప్పట్లుకొట్టారు.

స్త్రీ గౌరవంకోసం ఇంతగా తాపత్రయ పడ్డవాడు చంద్రమా? చంద్రమే? ... ఆ! చంద్రమే! మామూలుటికి చంద్రమే!

అదిచేత తాయారమ్మ నలభై యైదు యేళ్ళ వయస్సు - చక్కగా సింగారించుకుని, బంగ్లామడి వేసి, ముడిచుట్టూ పువ్వులతోరళములతో, ఒయ్యారంగా రోడ్డుమీద నడుస్తుంటే, ఆ కొంటె యువకులేలా ఊరుకోగలరు?

* * *

సంపుంగర ఇపుడు తాయారమ్మ ఒక పెద్ద ఆకర్షణ. అక్కడ చేరిన జనం గుంపు అక్కుల్లక్కులా ఆమె వేపున్నా పట్టి పట్టి మరీ చూసేవారు. కొన్ని నెలల్లో ఆమె లో ఎంత మార్పు! లోపలుకు పోయిన దవడలు చురుల పుట్టిన సంపాదించాయి; కొత్త అందం ఆమెనలంకరించింది చెవులపై కొత్త నమూనా రాళ్ళజోడు ఇరువైపులను చూసి పక్కిరిస్తున్నది. మొదలో ఒక పెళ్లెన్ ఆమె కంఠాన్ని కౌగలించుకుని ప్రతి వారిని ఆకర్షిస్తోంది.

"ఇవన్నీ తళుక్కాయుకే చేయించాడేమే" అని అడిగిన ఆలోపల ఈర్ష్యతో.

"అవును" అంది నిర్లక్ష్యభావంతో తాయారమ్మ.

"దానికేంలే, బాగుపుతిగింది" అంది ఇంకో ఆవిడ

"కాకపోతే ఏమిటిలేవే! రోజు లెప్పుడూ ఒకమాదిరిగానే ఉంటాయేమిటి? నాలుగురోజు లయినాక్కూడా, నాలుగు రోజులు పొద్దుమీ" అంది ఆ రోజున ఇంకో మనుషుల్ను.

ఇలన్నీ వింటూంటే తాయారమ్మకు నిజంగా స్వర్గంలో విహరించినట్లే ఉంది! 'సం , దేశంగ్రుడాడామె నివ అక్కుపై వైలా వలే, పిలవలేదు గాని, పిలిస్తే రంభకు గర్వభంగం చేసి వచ్చేశాన్నే' అనుకుంది ఎవరు అందం ఎవరికి ఆకర్షణగా ఉండదు చెప్పండి

ఆ ముసలమ్మ, తాయారమ్మే ఉన్నారు పంపుబద్ద

"నేను చెబుతున్నా పెద్దదాన్ని. వయసులోళ్ళు, నవ్వు ఉన్నకొద్దీ సంపాయించ లేక ఏడ్చాపు...నీ అదృష్టం కొద్దీ వయస్సు డిగిన్నా, కాలంగు పిక్కలున్నవాడే దొరికాడు వారి పోనియ్యకు" అని ఆ ముసలమ్మ సలహా చెప్పింది.

"నాకు చాతనైనంతవరకూ ప్రయత్నిస్తున్నానే...ఎన్ని చెప్పినా మగవాడే కదా" అంది తాయారమ్మ.

"ఓసి నీ తెలివి తెల్లారా!...ఆడది పరైందయితే, మగాడు తుక్కులా ఎడిశాంటాడే" అని, ఒక తత్వం చెప్పేసింది.

కతంలో బిందెలు మోసిమోసి కాయలుకట్టిన తాయారమ్మ భుజం, నేడు బిందెభుజంమీద పెట్టుకుటానికి వెనకాడుతోంది. కతంలో చీమూటలు, పేదరికంతోనూ, రోగాలతోనూ వత్తుడిగిన బలహీన శరీరం, నేడు పునర్యౌవ్వం పోనుకొని క్రొత్త చీరల్లో క్రొత్త జీవం పోసుకుంది. ఇదంతా, నీతకద్ద పూసుకుని అధిక్యతను ప్రదర్శించే చంద్రం చలవే!

అంతటితో ఆగిపోతే చంద్రం, పురుషాధిక్యతను కోరే తన గుణవర్గానికి అపచారం తలపెట్టినవాడిక్రిందే గమకట్టుకునేవారే బాపం!...జరిగి దాని కేంచేస్తా రేరైనా

* * *

సాయంత్రం మూడుగంటలైంది కుంచంమీద తాయారమ్మ ఏదో బాధతో మూల్గుతోంది. చంద్రం కూడా మూసపుడేశెదండీ!... నీతి అంటే బానిసలని, తాయారమ్మ కాదుగా కురి! ఆమె బాధను చూస్తూ ఊరుకోలేక, ఆమె పాదసేవ చేస్తూ, మధ్య మధ్యలో ఆమె నుదుటిపై చేయివేసి, నొప్పి తగ్గినదేమో అడుగుతున్నాడు. పని మనిషిరాని కారణంగా, అతడే బాగులుపొయ్యి వెలిగించి వేడినీళ్ళు అంతకు ముందుగానే పెట్టాడు ఇంతలోకే, అతని సేవకు అంతరాయం కలిగించింది తాయారమ్మకు సలహా చెప్పిన ముసలమ్మ వచ్చి.

"ఏమే ఎక్కడా కనపడ్డమేలేదు. ఎంత ముచ్చటైన మొగుడు దొరికితే మాత్రం" అంది ముసలమ్మ.

ఆ మాటలకు చంద్రం మహదానందాన్ని పొందాడు ఆ చుట్టు ప్రక్కల తన పేరును ఎంతమంది స్మరిస్తున్నారో ఇప్పుడు స్పష్టంగా గ్రహించాడు 'టీ' పట్టుకురావడానికి, ఫ్లాస్కు పుచ్చుకున్న చంద్రం వెళ్ళిపోయాడు.

"నువ్వు చెప్పినట్టే చేస్తున్నాకే. నాకూటు దాటడుగా ఏం చెప్పినా చేస్తాడే" అంది తాయారమ్మ.

"దేనికేంచేస్తాడు నే చెప్పలా వెళ్లాంమాట ఎత్తుతాడా?"

"ఆగాడబేలేకే... ఇప్పుడు పని మనిషినిగూడ పెట్టాడుగా" అంది తాయారమ్మ

"ఏం అట్టాఉండాకే."

"ఏం కాదులేకే...నన్నునిమిషం వదిలిపెట్టడు ఏంచెయ్యను చెప్పు - అందుకే కనపడ్డంలేదు" అంది తాయారమ్మ

"అట్టాగే ఉండకే ... నాలుగు డబ్బులు వస్తాకేనుగో"అని చెప్పి వెళ్లిపోయింది ముసలమ్మ

తాయారమ్మమాటల్లో ఏమీ అతిశయోక్తిలేదు చంద్రంతాయారమ్మకు దాసుడే అట్లాఅంటే, చంద్రంగుణవర్గానికి కోపంవస్తుందేమోగాని(ఎవరికైనా వున్న సంగతిమాట్లాడితే కోపమేం !...)ఆమె మాటలతనిలో సంగీతం-ఆమె ఎన్నో అతిసారో ధురానుభూతి...మరి మాటలం! నీతి ఇంపారకనుక, ఈ మాటలకు-మాటేతక్కువ, తెలివితక్కువదైపోయాయి... అల్లాంటి తాయారమ్మవద్ద, బజారులో వ్యాగారివద్ద పొందలేనందం, చంద్రానికి యింట్లోవున్న నీతివద్దఎలాదొరుకుతుంది?...అందుకే తాయారమ్మ అప్పుడు యివ్వవలసినదిగాను, అతనిని పని నుండి తొలగించుట అక్రమము, చట్టవిరుద్ధమనియు, ఇది సహకారసంస్థ కాన సరియైన చర్యలు తీసుకొని సొసైటీలోని యీ అరాచక పరిస్థితులను తొలగించవలసినదిగా రిజిస్ట్రారుగారిని కోరుతూ తన తీర్పులో వ్రాసియున్నారు తకిక్కనవారిని అన్యాయముగ, అక్రమముగ అనేక మాసములకొలది సస్పెండ్ చేసి నుంచి యింతకు కక్ష కక్షితత్వములను యిచ్చియుండలేదు. మాదకద్రవ్యాలకి జీతము కూడ తగ్గించి యున్నారు కనవాసీనియరు అయినప్పటికీ వారికి ప్రమోషను యీయకుండా జూనియర్లకు ప్రమోషను నిచ్చియున్నారు

ఈ యూనియన్ ఒక్కటే వుద్యోగుల సంఘము కాన వెంటనే యీ ఆంధ్రదేశేత సహకారసంఘం ఎంప్లాయీస్ యూనియన్‌కు రకిగ్నిషను యిప్పించాలి.

గ్రంథ సమీక్ష

మదరాసు గ్రామ పంచాయితీల ఆక్టులు

రచయిత: శ్రీ సి వి. నాయుడు

వెల; రు.16-0-0

ప్రచురణకర్తలు:- రాజాంబాకేవి ట్రస్ట్, తిరువళ్ళూరు, మదరాసు సమీపం.

1950 వ సంవత్సరపు మద్రాసు గ్రామపంచాయితీల చట్టమునుగూర్చి ఎన్నో గ్రంథాలు వెలువడినాయి. ఇట్టివికి ప్రచురితమైన గ్రంథాలలో ఎక్కువభాగము చట్టంలోని విభాగాలను (సెక్షన్స్), వాటి ననుసరించి రూపొందించిన నిబంధనల (రూల్సు)ను గుదిగుచ్చి ప్రచురించిన గ్రంథములే ఎక్కువ. కాలాగా వచ్చిన సవరణలతో నిబంధనలను (రూల్సు) మాత్రము విడిగా ప్రచురించినవారు కొందరు, నిబంధనలను, ప్రభుత్వ ఉత్తరువులను కలిపి టూకీగా ప్రచురణలుచేసి పొమ్మనేయుకున్నవారు మరికొందరు ఇటువంటివి పుస్తకాలవలన పంచాయితీ పరిపాలనా వ్యవహారాలలో పట్టే సందేహాలకు సంతృప్తికరమైన సమాధానాలు దొరుకుటలేదు. నాయుడిగారి గ్రంథం అటువంటిది కాదు. ఇప్పటివరకు ప్రచురితమైన గ్రంథాలలో నాయుడిగారి గ్రంథమే ప్రాయోగికమైనదని చెప్పుకొనుటకు అర్హత లిగివుంది

చట్టంలోని విభాగాలను, నిబంధనలను జతపరచి ప్రచురించుటతోపాటు వాటిలో ప్రతిదానికీ నాయుడుగారు వ్యాఖ్యానము వ్రాశారు ఉదాహరణపూర్వకమైన వివరణ యిచ్చారు వివాదాస్పదమైన సమస్యలపై కోర్టులు యిచ్చిన తీర్పులను కూడ సందర్భానుసారంగా సంగ్రహించి పేర్కొన్నారు పంచాయితీల కార్యకలాపాల నుంచి వలసిన బాధ్యత నుండి లైన ప్రజాతంత్ర సూత్రాలకు తిలోదకాలివ్వడం నివారణకరం ఏది యేమైనా సమగ్ర చట్ట వల్ల ప్పుడు నాయుడిగారి ప్రస్తుతగ్రంథాయొక్క ప్రయోజనం పరిమితమవుతుంది పంచాయితీ చట్టాన్ని సూచ్చి విశేష అనుభవం కలిగిన నాయుడుగారు ఆంధ్రప్రజకు కొత్త చట్టమైన చక్కని సుకొత్త గ్రంథాన్ని త్వరలో అందించగలరని ఆశించుకొనుచున్నాం

నాయుడు రు తమిళనాడులో స్థిరపడినవారగుటవల్ల అచ్చటి ముద్రణాలయాలలో ఈ గ్రంథాన్ని అచ్చు వేయించడంవల్ల వారి తెలుగు రచనపై తమిళభాషా ప్రభావం విశేషంగా కనబడుతున్నది "కట్టాయము", "ఉడి శాసనము", "శెలవు చేసి శాసనము" మొదలైన పదప్రయోగాలు తమిళభాషా ప్రభావమే 'జంగమసొత్తు' అనే మాటకు బదులు 'పరాస్తి' అనే పదప్రయోగమే బాగుంటుంది

"నగరము లంతటి పెద్ద గ్రామాలలో తప్ప చిన్న గ్రామాలలో ఇంటి పన్ను విధించుట సరియైనదని తోచలేదు" (పేజీ : 361) అనే - యుడుగారు అభిప్రాయంతో ఏకీభవించుట కష్టము బీదల యిండ్లను తీసివేయుటకు చట్టములోనే అవకాశమున్నది. అన్నిరకాల యిండ్లపైన గ్రామాదులలో పన్ను తొలగించితే మైనర్ పంచాయితీలకు ఆదాయపు వనరులు తక్కువ అవుతాయి గ్రామ అవసరాల దృష్ట్యా ఏదైనా స్థిరాస్తిని స్వాధీనపరచునపుడు పంచాయితీలు కోర్టువారు అధికారులు దేనికి అనవసర లయినప్పుడు తగ్గాలంటే నాయుడుగారు చెప్పినట్లు రెండవ ప్రపంచ యుద్ధకాలంలో మారిగా స్థిరాస్తులను పంచాయితీలకు స్వాధీనపరచడం వుచిత.

(పేజీ:- 356)

నాయుడిగారు ప్రధాన మదరాసు గ్రామ పంచాయితీల చట్టం అమలులో వున్నంతకాలం పంచాయితీ నిర్వాహకులకు అత్యంత ఉపయోగకారి. వుంటుంది టంలో సందేహం లేదు.

— జోశ్యేశ్వరరావు

అక్టోబరు 31 వ తేదీన తెలుగు బ్రాంచియూనియన్ ఆధ్వర్యంలో జరిగిన మున్సిపల్ వర్కర్సు సర్కిల్ బాడీలో శ్రీ కొత్తు నాగేశ్వరరావు రాష్ట్ర సంఘ నిర్ణయాలు వివరించారు తెలుగు బ్రాంచి యూనియన్‌ను పునర్నిర్మాణం చేయుటకు తీర్మానించారు.

చంద్రానికి సుగ్రీవాజ్ఞ!...

చంద్రం గుమస్తాగా కిష్టాకు పెద్దఎక్కు వచ్చింది...వాళ్ళు చంద్రం యిట్లా ఎందుకై పోయాడని ఆలోచించడం ప్రారంభించారు తానీ విధంగా తనకు తెలియకనే దాసుడైపోయాడుచ ద్రం...వేశ్యాలంకృతఫలితమే...కళ్ళ ఈ తాయారమ్మ అతనికి రంభ...కారణం అతను మాకు ఏం చెప్పాలడు?

అతణ్ణి పనిమానించాలని అని అనుకున్న అతనిగుమస్తాగుంతా చీదరించుకుని, ఆ పదార్థాలు పెట్టారు! 'దోహి' అన్నారు ?...పాపం శమించుగాక !...

దానికి సమాధానంగా, కిమ్మనుడు చంద్రం మాత్రం పశ్చాత్తాపంతో ఊరుకున్నాడా?...ఊరుకోలేదు

"పురుషాధిక్యాను కోరే పురుషుల్లారా!...ఆడదాణ్ణి మీరూ యిలాగే! మీ జీవితాలు తిడిమిగాచుకోండి" అన్నాడు

"ధ్యాయ విషయమో?" అన్నారు వారు.

"అది నా యిష్టం. నాకు సర్వాధికారాలున్నయ్" అన్నాడు.

దాంతో కొంత సర్దిపడ్డారు చంద్రం యుద్ధాన్నారు వాళ్ళ వద్దకెళ్ళి, పెస్టల్ ప్రేమ్ చేతులకు అంది లోపం

"ధర్మపు వ్యధికారాలున్నయాక్రోతాయుగం అండు. కలియుగం కాదు" అంది క